గురుదక్షిణ

శ్రీమతి మాధవపెద్ది
పుణ్యశీలా ప్రసాద్

"ఒరేయ్ రాజా "

ఇంటికి వస్తూనే పిల్చాడు కుమార్.

జవాబు లేదు.

"రాజా . ఒరేయ్ — రాజా .."

ఈసారది పిలుపులాగా లేదు. గర్జనలాగా వుంది!

"లేదండీ —" అంటూ వచ్చింది స్వర్ణ

"లేడా — ఎక్కడికెళ్ళాడు ? పిలుముందు." భార్యని కసిరాడు

భర్త ఉగ్రరూపం చూసి హడలెత్తింది స్వర్ణకి!

గబుక్కున వంటింట్లోకి వెళ్ళి — పనిమనిషిని పంపించింది, ఆడుకుంటున్న కొడుకుని పిల్చుకు రమ్మని!

కొడుకు వచ్చేలోపల భర్త కోపం చల్లార్చడం ఎట్లాగో అర్థంగాక సతమతమవసాగిందామె. కొడుకు వస్తున్నాడేమోనని చూస్తూ — అప్పుడే రాకుండా వుంటే బావుండునని కూడా అనుకుంటోంది ఆమె గుండెలు దడదడలాడసాగాయి!

ఇవతల కుమార్ అశాంతిగా అటూ, ఇటూ పచార్లు చెయ్యసాగాడు అతడి కోపం ఇంకా తగ్గకపోగా .. ఆలోచించిన కొద్దీ కొడుకు రావడం ఆలస్యమయినకొద్దీ ఎక్కువ కాసాగింది.

ఇంతలో రానేవచ్చాడు కోడుకు రాజా! "రా రా ఇటు" చెవి పట్టుకుని లాగాడు వాడ్ని కెవ్వుమన్నాడు — వాడు

తల్లి ప్రాణం గిలగిల లాడింది

"నిన్న పరీక్షలో ఏం చేశావు "

" . . "

చెవి చేతిలోనే వుంది

"చెప్పు . వెధవా ?!" గట్టిగా మెలితిప్పాడు, చెవిని. వాడు పెద్దగా ఏడ్చాడు

"ఏడుపు కాదు — చెప్పముందు "

వాడు మాట్లాడలేదు

"చెప్పారి . లేకపోతే చంపేస్తాను . కాపీ చేశావా లేదా ?"

మళ్ళీ మౌనం గుడ్లల్లో నీళ్ళు !!

"చెప్పు !!!"

స్వర్ణ కూడా ఉలిక్కిపడింది

"అవును చేశాను..." బుగ్గల మీద కన్నీళ్ళు జారాయి!

"వేలెడంత లేవు వెధవా . ఎందుకు చేశావు ? చెప్పు ఎందుకు చేశావు ?. . నిన్ను . . నిన్ను " ఆ చెంపా — ఈ చెంపా — ఎడాపెడా వాయించాడు జుట్టు పట్టుకుని గుంజి వంగదీసి వీపు మీద ఫెడీ ఫెడీమని బాదాడు!

దెబ్బ దెబ్బకీ బాధతో అరుస్తూ . ఏడుస్తున్నాడు రాజా !

వాడు ఏడ్చినకొద్దీ కోపం ఉధృతమవుతోంది కుమార్‌కి. తన వళ్ళు తాను మర్చిపోయాడు. బెల్టు వూడదీశాడు

"చేస్తావురా ఎప్పుడన్నా మళ్ళీ చేస్తావురా... ఇడియట్ చీల్చేస్తాను " బెల్టుతో ఈడ్చి ... ఛెళ్ళున కొట్టాడు

"అమ్మా " ఆక్రందన!

"నోర్మయ్ రాస్కెల్ .. ఏడ్చావంటే..." మళ్ళీ ఇంకోటి

మళ్ళీ . మళ్ళీ.

స్వర్ణ వచ్చింది ఒక్క దూకున — దెబ్బ బిడ్డ మీద పడకుండా బెల్ట్ పట్టుకుంది

"నువ్వడ్డులే. ఇవాళ వీడి సంగతేమిటో తేలిపోవాలి. వీడి అంతు చూస్తాను.."

"ఏమిటా మాటలు? మీకు మతి పోయింది పిల్లాడేదో తెలీక చేశాడని .."

"తెలీకా? ఏమిటే తెలీనిది? కాపీ చెయ్యగూడదని తెలీదూ? వాళ్ల టీచరు ఏం రాశాడో చూడు. వీడి నిర్వాకం గురించి వీడు పరీక్షలింక రాయడానికి వీల్లేదూ — మా స్కూల్లో గూడా ఇంకనించి చదవనియ్యమంటూ చూడు. నీకూ తెలుస్తుంది కన్నావు. నువ్వుతుణ్ణే! అసలీ బుద్ధులు మీవైపునించే వస్తుంటాయి — నువ్వు కొట్టుంటావు కాపీలు అవినీతి కుటుంబం. ఛీ."

"మేమా?. అవినీతిపరులమా? —"

"అవును — మీరే —"

బెల్టు విసిరేసి — "చెప్పుకో. ఏం చెప్పుకుంటావో నీ కొడుక్కి చేసుకో. ఏం చేసుకుంటావో ఈ కొంపలో నేనింక క్షణం వుండను."

జేబులోంచి తీసి, ఒక కాగితం విసిరేసి వెళ్ళిపోయాడు కుమార్

చదివింది స్వర్ణ

వీడు కాపీ చేస్తున్నందుకు గాను — ఇతర్లకి అందిస్తున్నందుకు గాను— వీడ్ని స్కూల్లోంచి తీసెయ్యాల్సి వుంటుందనీ— తగిన చర్య తీసుకుని బుద్ధి చెప్పమనీ. వీడి వల్ల స్కూలు మొత్తానికే చెడ్డ పేరు వస్తోందనీ రాసుంది అందులో అది వాడి భవిష్యత్తుకే మంచిది కాదని కూడా వుంది అందులో

రాజా ఏడవ తరగతి పబ్లిక్ పరీక్ష రాస్తున్నాడు.

అంటే పబ్లిక్ పరీక్షలోనే వీడు కాపీనా? అందులో ఏడవ తరగతిలో?

స్వర్ణకి మతిపోయింది.

* * *

"స్వర్ణా వీడికి బోర్డింగ్ స్కూల్లో సీటు వచ్చింది, చేర్పేస్తాను ఇక్కడుండి మరీ చెడిపోతున్నాడు. వెధవ! ఏమంటావు?"

"ఒక్కగా నొక్కడు— వాడ్ని దూరంగా వుంచుకుంటామా?"

"ఉంచుకోక? చెడగొట్టుకుంటావా? ఇక్కడ వీడికి చెడ్డ స్నేహాలు ఎక్కువవుతున్నాయి మొన్నటికి మొన్న వీడిచేతిలో సిగిరెట్టు చూశాను ఇంకోరోజు బడెగ్గొట్టి సినిమాకి వెళ్ళాట్ట! ఈ రీతిలో సాగుతోంది వీడి వ్యవహారం నాకు టైములేదు వీడ్ని చూసుకోడానికి నీకూ అంతే ..."

ఏం మాట్లాడలేకపోయింది స్వర్ణ

మరి ఆమెకూడా ఉద్యోగస్థురాలేనాయె!

పగలిద్దరూ ఇంట్లో వుండరు.

* * *

పిల్లవాడ్ని తీసుకుని ప్రయాణమయ్యారు — స్వర్ణ, కుమార్‌లు

ఆ స్కూలు వాళ్లకి చాలా నచ్చింది చూశాక నిశ్చింత అనిపించింది.

పిల్లవాడ్ని స్కూల్లో చేర్చి...ఫీజు చెల్లించారు.

ఆ తరువాత హాస్టల్‌కి వెళ్ళారు

రూములో అన్నీ అరేంజ్ చేశారు

పిల్లవాడ్ని వదిలారు — రూము చక్కగావుంది. ఒక రూములో ఏడెనిమిది మంది వీడి ఈడు పిల్లలు! ఒక్కొక్కళ్లకీ ఒక్కొక్క మంచం, పరుపు, దిండు, బీరువా, గుడ్డల స్టాండు, చెప్పుల స్టాండు — అన్నీ వున్నాయి.

రాజాకి కూడా ఉత్సాహంగానే వుంది!

హవుస్ మాస్టర్ ఎక్కడికో వెళ్లి అప్పుడే వచ్చారన్నారు!

స్వర్ణ — కుమార్ ఆయన్ని కలుసుకోడానికి వెళ్లారు.

కుమార్ ఆగిపోయాడు.

ఆయన.

ఆయన రామచంద్రరావుగారు!!

తన మాష్టారు!

నమస్కారం చెయ్యాలనిగూడా తోచలేదు చెమటలు — వళ్లంతా!

"మీరా. మాష్టారూ" కుమార్ పెదవులు కదిలాయి!

"అవునోయ్. నన్ను గుర్తు పట్టావన్న మాట! రిటైరయినా మళ్లీ చేరక తప్పలేదు. కుటుంబ భారం వహించాలి గదా? అడ్‌హాక్ టీచరుగా చేరాను ఇల్లంటూ వుండాలి గదా? హవుస్ మాస్టరుగా వుండమంటే సరేనన్నాను ఏదో జరిగిపోతోంది కాలక్షేపం. మా రెండు పొట్టలు నిండకపోతాయా? అవునూ. నువ్విప్పుడేం చేస్తున్నావోయ్ కూచో కూచో ఈ అమ్మాయి నీ భార్యా? వీడు నీ కొడుకా?. రా బాబూ రా భయపడకు నా దగ్గిర కూచో" పిల్లవాడ్ని దగ్గిరకి తీసుకున్నాడాయన.

కూచున్నాడేగానీ — కుమార్ మనసు మనసులో

మతానికి ప్రాముఖ్యం

పశ్చిమ జర్మనీలో మతంపట్ల ఆసక్తి పెరుగుతున్నది మత సంబంధమైన పుస్తకాలకు మంచి గిరాకీ ఏర్పడుతున్నట్లు పుస్తక ప్రచురణ కర్తలు తెలియచేశారు ఎక్కువ మంది ప్రజలు "జీవితం అంటే ఏమిటి?" అని ప్రశ్నిస్తున్నారు, ప్రశ్నించుకుంటున్నారు దీనికి సమాధానం మతపరమైన పుస్తకాల్లో తప్ప మిగిలిన గ్రంథాల్లో దొరకటం దుర్లభం. ఇటీవల ఫ్రాంకుపర్టులో జరిగిన పుస్తక ప్రదర్శనలో మత పరమైన పుస్తకాలకు ప్రాముఖ్యం లభించింది అన్యమతాల గురించి కూడా ఈ ప్రదర్శనలో పుస్తకాలు లభించాయి పుస్తకాల తీరుకూడా మారింది. కేవలం చిన్న పిల్లల నీతి కథల మాదిరి కాకుండా పెద్దవారికి కూడా ఆసక్తికరంగా ఉండే పుస్తకాలనుకూడా ప్రచురిస్తున్నారు ఎన్నడూ మత గ్రంథాల జోలికి వెళ్ళని ప్రచురణకర్తలు కూడా వీటిని ప్రచురిస్తున్నారు

లేదు స్వర్ణ మాట్లాడేస్తోంది కొడుకు గురించి అప్పగింతలు పెడుతోంది!

కుమార్ మనసు గిర్రున గతంలోకి వెళ్లింది!

* * *

ఎస్ ఎస్ ఎల్ సి పబ్లిక్ పరీక్ష లింక వారం రోజులే వున్నాయి పరీక్షలంటె ఎప్పుడూ భయమూ లేదు లక్ష్యమూ లేదు తనకి! సెలెక్షన్ పరీక్షలలో తనని సెలెక్ట్ చెయ్యలేదు చాలా రోషం వచ్చింది తనకి టీచర్లతో పొగరుమోతుగా మాట్లాడాడు

అప్పుడే కొత్తగా వచ్చాడు కుర్ర టీచరు లెక్కలకి ఆయనే రామచంద్రరావుగారు ఆయనే— ససేమిరా తను పబ్లిక్ పరీక్షలకి కూచోడానికి వీల్లేదన్నది! కారణం— తనకి లెక్కల్లో సున్నా వచ్చింది సెలెక్షన్లలోనే సైన్సులోను— మిగతా అన్నిట్లోనూ తప్పాడు పాసయింది ఒక్క తెలుగులోనే! "ఇట్లాంటి వాళ్లందర్నీ పరీక్షకి పంపిస్తే— వాళ్లు తప్పడమేకాదు — మన స్కూలుకి పేరు పోతుందని—" ఆయనే హెడ్‌మాస్టర్‌తో చెప్పాడు! పైగా తనతో గూడా— 'నువ్వింత వీగ్గావున్నావు కాబట్టి— నువ్వింకో సంవత్సరం చదువు అది నీకే మంచిది నేను హెల్ప్ కూడా చేస్తాను' అన్నాడు!

"ఈయన బోడి సలహాలు ఎవడికి కావాలి?" అనుకున్నాడు గూడా తను!

తన తండ్రి హెడ్‌మాస్టరుతో మాట్లాడి — హామీ ఇచ్చాక— తను బాగా చదివి పాసవుతానని ప్రామిస్ ఇచ్చాక— పరీక్షలకి కూచోడానికి అనుమతి ఇచ్చారు — ఎట్లాగయితేనేం

తను రామచంద్రరావుని చూసి వెక్కిరింపుగా నవ్వాడు! పొగరుమోతుగా నవ్వాడు! నిలక్ష్యమేమిటన్నట్లు నవ్వాడు!!

అప్పుడాయన మొహం ఎట్లావుంది? బహుశా తనని చూసి జాలిపడ్డట్టు నవ్వాడేమో!! అప్పుడది తనకి తెలీలేదు

పబ్లిక్ పరీక్షలు భయపెడుతున్నాయి! చదవడం ఎట్లా? పుస్తకం తెరిస్తే ఏమీ అర్థంకావు బుర్రకెక్కవు. అసలెప్పుడన్నా క్లాసులో ఈ పాఠాలు వింటేగా — తనకి తెలియడానికి? రామచంద్రరావుగారూ, మిగిలిన టీచర్లూగూడా — ఎక్కడ ఏవి తెలియకపోయినా — తమని అడగమనీ — క్లాసులోనైనాసరే — క్లాసు బయటయినాసరే — ఇంటి దగ్గిరైనాసరే చెప్తామనీ — మరీ, మరీ చెప్పారు అవి తనలాంటివాళ్ల చెవికెక్కలేదసలు!

చూస్తూండగానే వారంరోజులూ గడిచాయి! తెల్లవారితే పరీక్ష!! ఏం చెయ్యాలి? ఆలోచించి — ఆలోచించి ఇంపార్టెంట్ అనుకున్నవన్నీ ఒక కాగితం మీద రాసుకున్నాడు జాగ్రత్తగా దాచి తీసికెళ్లాడు అది కాపీ! అవును కాపీనే!! జాగ్రత్తగా చూసి రాయడంలో ఆ రోజుకి కృతకృత్యుడయ్యాడు రెండో రోజు లెక్కల పరీక్ష.

తమతోబాటు సెంటరుకి రామచంద్రరావు గారొచ్చారు అందరికీ బెస్ట్ ఇస్తూ, ధైర్యం చెప్పారు చివరికి పరీక్షహాల్లోకి పంపిస్తూ—ఆయన అందర్నీ చేరబిల్చి. చెప్పాడు. చాలామంచిగా— 'జేబులోంచి కాగితాలుంటే తీసెయ్యండి అది మన స్కూలుకి చెడ్డపేరు' అని ఎవ్వరూ ఏమీ





మాట్లాడలేదు. ఆయనే చనువుగా అందరి జేబులూ వెదికాడు. తన జేబులోంచి కాగితాలు బయట పడ్డాయి. అవతల స్త్రైమవుతోంది. కంగారు

తన చెయ్యి పట్టుకుని మూలకి లాక్కెళ్లాడాయన! ఎడాపెడా చెంపలు వాయించాడాయన! కాగితాలు ముక్కలు ముక్కలుగా చించేశాడు

"రాస్కెల్ నీకింకా బుద్ధి రాలేదా? అందుకే నిన్ను పరీక్షలకి సెలెక్ట్ చెయ్యొద్దన్నది! వెళ్లు లోపలికి . బుద్ధిగా రాయి తెలిసింది. తప్పితే— తప్పుతావు — ఫరవాలేదు ." అంటూ వెళ్లిపోయాడు!

తనకి ఏడుపు — కోపం — రోషం — కసి — కచ్చ — !! పరీక్ష హాల్లోకి వెళ్లాడు అట్లాగే — ప్రశ్న పత్రం అర్థమేకాలేదు అర్థమయినంతవరకూ కూడా రాయలేకపోయాడు! మనసు మండుతోంది! అరగంటన్నా గడవకముందే బయటికి వచ్చేశాడు ఆయన కనబడితే ఆ కోపంలో ఏం చేసేవాడో — ఆ రోజు! హత్యే చేసేవాడేమో మరి! కానీ ఆయన కనబడలేదు!

ఆ తరువాత పరీక్ష మరోటి. . అన్నీ అట్లాగే జరగాయి ఆయనమీద కచ్చతో కాపీ కొట్టడానికే ప్రయత్నించాడు వీలున్నప్పుడల్లా కాపీ కొట్టాడు! కానీ... ఆయన ఇతర టీచర్లతో ఏం చెప్పాడో మరి — వాళ్లుకూడా తనవో కంట గమనిస్తూనే వుండేవారు! అవకాశమంతగా దొరకలేదు తనకి! పరీక్షలయ్యాయి. అమ్మయ్య అనుకున్నాడు కాలేజీ గురించి ప్లానులు వేశాడు! కానీ పరీక్షలో తప్పాడు తను! ఇదంతా ఆ రామచంద్రరావుగారివల్లనే! ఆయనంటే కచ్చ పెరిగింది!

దీనికి తగ్గట్టు, మళ్లీ ఆ స్కూల్లోనే చేరి చదవమన్నాడు తన తండ్రి!! ఎంత అవమానం — అది!! తన జూనియర్సు — తనకి క్లాసుమేట్సు!! మళ్లీ రామచంద్రరావుగారే లెక్కల టీచరు! మళ్లీ అదే తీరు!

ఈసారి ఈయన అంతు చూడాలనుకున్నాడు— తను! ఎన్నెన్నో కంప్లెయింట్లు ఆయనమీద హెడ్‌మాస్టరుకి చేసేవాడు — తను — ఇంకా కొందరితో కలిసి!

గు రు ద క్షి ణ

ఆడపిల్లలతో ఈయన ప్రవర్తన విపరీతంగా వుందని రాసి మరీ ఇచ్చాడు — ఒకసారి!

అట్లాచేసి — ఇట్లాచేసి — చివరికి ఆయన ఈ స్కూల్లో వుంటే— మేము క్లాసులకి రామనీ— ఆయన్ని ఇక్కడ్నుంచి పంపివెయ్యాలనీ గొడవ — గందరగోళం చేసి— చివరికి అది స్ట్రైకుగా మార్చాడు! క్లాసు రూములు— ఫర్నిచరు— ధ్వంసం చేశారు— తామంతా కలిసి!

ఆ స్కూలే కాదు— ఆ పట్టణ మంతా మారు మోగిపోయింది! ఆ స్ట్రైకే ఇంకెన్నిటికో దారి తీసింది! అందరికీ — అన్నిటికీ లీడరు తనే!!

చివ్వరికాయనే అక్కడే రిజైను చేసి వెళ్ళిపోయాడు!!

ఆ రోజుల్లో తన పేరంటే చాలా మంది టీచర్లకే హడల్! ఆ ఊళ్లో తన పేరు తెలీని వాళ్లూ లేరు — అప్పట్లో! అదో ఘనకార్యం! తనో హీరో!! అదో విజయ గర్వం!!!

* * *

మేష్టారెక్కడి కెళ్ళారో— ఏ స్కూల్లో చేరారో— ఎట్లా వున్నారో— తనకి అక్కర్లేకుండా పోయింది అప్పుడు!

ఆయనకేం? ఆయన పేరుకి తగ్గవాడు! సత్యసంధుడు! న్యాయమూర్తి! ఎక్కడున్నా అట్లాంటి వారిని వారి సత్ప్రవర్తనే రక్షిస్తుంది!

గగన కుసుమాలు

మెడిసిన్, ఇంజనీరింగ్ చదువులు
చదవగలిగిన వాళ్లకి
అవి తెస్తాయి
ఎక్కడలేని
అంద చందాలు
వాటికి
చెల్లించవలసిన మూల్యం మాత్రం
సామాన్యుడి తాహతుకి
అందని 'చందా'లు!

— కాశీనాధ & కాశీనాధ

అది తనకి తెలీలేదు అప్పట్లో!

"ఆయన ప్రధానోపాధ్యాయుడిగా కూడా పని చేసి— విదేశాలకి వెళ్లివచ్చి— బెస్ట్ టీచరు— అవార్డు కూడా తెచ్చుకున్నారుట! ఇంత పేరున్న ఈ స్కూలు వాళ్లు ఆయన రిటయిరయినా — ఆయన్ని వెళ్లి స్వయంగా అడిగి— ఈ స్కూలుకి తెచ్చుకున్నారట— తనంతట తనే— ఆయన తనకే హోదాలూ వద్దనీ— పిల్లలకి పాఠాలు చెప్తూ— వాళ్లతోనే వుంటాననీ అన్నారట! ఆయనంతటి నిరాడంబరజీవి మరొకరు వుండరు"

ఇవన్నీ ఇక్కడీయన్ని కలవక ముందు— ఈయన గురించి విన్న నిజాలు! ఇవన్నీవిని ఈయన్ని తప్పకుండా చూడాలనుకున్నాడు తను! కానీ

ఆయన ముఖం చూడడానికి కన్నా తన కర్హత వుందా?

లేదు! లేదు!! అంతదాకా ఎందుకు? తను తన కొడుకుని గొడ్డుని బాదినట్లు బాదాడే ఎందుకు? వాడు చేసిన తప్పేముంది? వాడు తన కొడుకు! తన అడుగుజాడల్లోనే నడిచాడు

తను ఎస్సెల్సీలో ఇది చేస్తే . . వాడు ఏడవ తరగతిలోనే ఇది మొదలుపెట్టాడు! ఇంక ముందు, ముందు? ఏవేవో సంఘటనలు ..

వద్దు — వద్దు ..

* * *

"అరెరే అదేమిటోయ్ ." లేవనెత్తారు మేష్టారు. కన్నీళ్లతో పాదాభిషేకం చేస్తున్నాడు — కుమార్

"మేష్టారూ నన్ను క్షమించండి నేను చేసింది ఎంత పెద్ద తప్పో గ్రహించలేకపోయాను, అప్పుడు అందుకే అందుకే ఆ సరస్వతీదేవి నన్ను కరుణించలేదు. నా బిడ్డని మీ శిక్షణలో — మీ ఆశీస్సులతో — తీర్చిదిద్దండి మేష్టారూ వాడికి విద్యాదానం చెయ్యండి. వాడు నాలాగా గాకుండా వుండాలి మాష్టారూ "

అంతకంటే మాటలు పెగల్లేదు.

"నీ తప్పేముందోయ్ అంతగా బాధ పడతావు? ఆ వయసు అట్లాంటిది!"

చల్లగా నవ్వుతూ — రాజా తలనిమిరారు మేష్టారు!

ఆయన కళ్లల్లోనూ నీళ్లు తిరిగాయి!! ★